జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 30 అక్టోబర్ 2025 పేజీలు : 14

2 లో..



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా యంత్రాంగం, ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

- ముంపుకు గురయ్యే ప్రాంతాల పరిశీలన
- వరద నీటితో ఎవరు సాహసాలు చేయవద్దు
- తుఫాన్ వర్షాలపై అధికారులతో సమీక్ష
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**చౌటుప్పల్, అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి )**

మొంథా తుఫాన్ కారణంగా జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. జిల్లాలో అకాల వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందస్తుగా చౌటుప్పల్ పట్టణంలోని ఊర చెరువు ఎఫ్ టీ ఎల్ పరిది లో, చెరువు ...మిగతా 2లో



2 లో..

## నవంబర్ 1న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ మహా ప్రదర్శన

విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్ పై దాడి దుర్మార్గపుచర్య సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

## ఇళ్లలోకి వరద నీరు, పాములు
# భయాందోళనలో ప్రజలు

**నాంపల్లి, అక్టోబర్, 29 (ప్రజా జ్యోతి):**

మొంథా తుఫాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నాంపల్లి మండల కేంద్రంలోని కోమటికుంట నిండు కుండల నిండి నీళ్లు ఇళ్లలోకి చేరాయి. ఎగువ ప్రాంతం గుమ్మన్న కుంట వాగు నుంచి భారీగా వరద రావడంతో నాంపల్లి కోమటి కుంటకు ఒక్కటే గూన ఉండడంతో ఎక్కవ నీళ్ళు దిగువకు వెళ్ళక ఇళ్లలోకి చేరాయి. గాదేపాక పెద్దయ్య, ఎదుల్ల నరసింహ ,గాదేపాక లక్మమ్మ, సుదర్శన్ ఇళ్లలోకి నీళ్లు చేరాయి. దీంతో మోరీలు నిండనిండి, పాములు, కప్పలు, పందులు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు ఇళ్లలోకి వెళ్ళే పరిస్థితి లేక భయాందోళనలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో కూడా వరద నీరు తగ్గకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు కోమటికుంటకు మరో రెండు పెద్ద గూనలు వేసి వరద నీటిని దిగువ ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.



8 లో..



ఆపదంటే చాలు...రక్తం ఇచ్చేస్తాడు




9 లో..

మాదక ద్రవ్యాలు, మద్యం డ్రగ్స్ సమాజాన్ని దెబ్బతీస్తున్నాయి

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తుఫాన్ వల్ల ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షాలు**

**వర్షం నీటితో నిండి అలుగులు పారుతున్న చెరువులు, కుంటలు**

**ముందస్తుగా దండు మల్కాపురం చెరువు అలుగునీరు దారి మళ్లింపు**

**అన్ని శాఖల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

**చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి**

**చౌటుప్పల్, అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి ) :**

మొంథా తుఫాన్ ప్రభావంతో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ డివిజన్ వ్యాప్తంగా బుధవారం తెల్లవారుజామున నుండే విస్తారంగా వర్షాలు కురుస్తున్నందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఆర్డీవో వెలమ శేఖర్ రెడ్డి తెలిపారు. వివిధ శాఖల అధికారులతో కలిసి వర్షం నీటితో నిండి అలుకులు పారుతున్న చెరువులను బుధవారం పరిశీలించారు. వర్షాల కారణంగా పలు గ్రామాలలో చెరువులు, కుంటలు నిండి అలుగులు పోస్తున్నాయి. రహదారులపై ఉన్న కల్వర్టులపై నుండి వరద నీరు రోడ్లపై భారీగా ప్రవహిస్తుండటంతో పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడి రైతులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. భారీ వర్షాల కారణంగా దండు మల్కాపురం చెరువు నుండి వరద నీరు అలుగు ద్వారా ప్రవహించి కైతాపురం, లక్కారం చెరువులు నిండి చౌటుప్పల్ ఊర చెరువులోకి చేరుతుంది. వరద నీటి కారణంగా ఊర చెరువు నిండి గతంలో మాదిరిగా చౌటుప్పల్ పట్టణం ముంపుకు గురై అవకాశం ఉండటంతో ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఇరిగేషన్ ఈ ఈ మనోహర్, డీ ఈ రాజ వర్ధన్ రెడ్డి, మండల తహసిల్దార్ వీరబాయి, చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కమిషనర్ గుత్తా వెంకట్రామిరెడ్డి లు



అప్రమత్తమై ముందస్తుగా దండు మల్కాపురం చెరువు అలుగు నుండి వచ్చే వరద నీరును కైతాపురం చెరువులోకి రాకుండా జెసిపి ద్వారా తవ్వి అడ్డుకొని మూసి కాలువలోకి దారి మళ్లించారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తుగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా చౌటుప్పల్ ఊర చెరువులోని అలుగు ప్రాంతంలో చెట్లను తొలగించి శుభ్రం చేశారు. తుఫాన్ వల్ల వర్షాలు కురుస్తున్న ఆర్డిఓ శేఖర్ రెడ్డి అన్ని శాఖల అధికారులతో ఆర్డీవో కార్యాలయంలో తుఫాన్ వల్ల కురుస్తున్న వర్షాలు, వరదలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, రెవెన్యూ గిర్దావరి బాణాల రాంరెడ్డి తదితర అధికారులతో పాటు మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, దండు మల్కాపురం పంచాయతీ కార్యదర్శి రమాదేవి రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# నవంబర్ 1న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ మహా ప్రదర్శన

**విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్ పై దాడి దుర్మార్గపుచర్య**

**సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం**

**రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులే**

**న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవడానికి నవంబర్ 1న హైదరాబాదులో భారీ నిరసన ర్యాలీ**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

**నల్గొండ టౌన్ ఆక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)**



భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించిన వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... దళితులపై ఇప్పటికి వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో ఓ దిక్కు జరుగుతూనే ఉన్నాయన్నారు. మీడియా ద్వారా చూస్తూనే ఉన్నామన్నారు. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీంకోర్టులో బూటుతో దాడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనతో దేశం, ప్రపంచంలోనే ప్రజలు నివ్వెరపోయారన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉన్నారని ,కేసులు పెట్టలేదని ,న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు తీసుకోలేదని ,మానవ హక్కుల కమిషన్ స్పందించలేదంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్థించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని చెబుతూనే ఉన్నారన్నారు. ధర్మం ముసుగులో, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించడం లేదని,చట్టాలకు విలువ ఇవ్వడం లేదు కదా అని భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే, విలువనివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ.. మనం ఈ దేశభక్తులం ఎట్లా అవుతామని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేయరని తెలిపారు. దళితుడు జస్టిస్ గవాయ్ స్థానంలో వేరే జస్టిస్ ఉంటే దాడి జరిగేనా అని ప్రశ్నించారు.? గతంలో జార?ండ్ రాష్ట్రంలో న్యాయవాది, న్యాయమూర్తి మధ్యన జరిగిన చిన్నపాటి వాగ్వివాదంపై న్యాయమూర్తిని అవమానించాడని ఐదుగురు జడ్జిల బృందం అర్ధగంటలో న్యాయవాదిపై కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా రౌడీషీటర్ రియాజ్ పై 40 కేసులు ఉన్నాయని, నిజాంబాద్ లో సంఘటన జరిగితే హైదరాబాద్ పోలీసు కస్టడీలో ఉన్న రియాజ్ ఎలా చనిపోతాడని మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసిందని గుర్తు చేశారు. దీనిని బట్టి చూస్తే చీఫ్ జస్టిస్ దళితుడి మీద సుప్రీంకోర్టులో దాడి జరిగితే సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇంకా దళితులకు జరగాల్సిన న్యాయం జరగట్లేదని, దళితులు ఏ స్థాయికి ఎదిగినా కూడా అవమానాలు దాడులు, హత్యలు, జరుగుతున్నాయన్నారు. వారికి న్యాయం జరగట్లేదని స్పష్టం అవుతుందన్నారు. అధికారాలు ఉన్న పోలీసులు, మానవ హక్కుల కమిషన్, రాజ్యాంగ సంస్థలన్నీ ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు..? దాడి చేసిన వారు స్వేచ్ఛగా ప్రెస్ మీట్లలో సోషల్ మీడియాలలో మాట్లాడుతూ.. మా విశ్వాసాల పరంగా దాడి చేశాం. దానికి కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నారని, ఎవరు విశ్వాసాలు వారి వ్యక్తిగతం. ఎవరి మతాలు వారు దేశంలో గౌరవించుకుంటున్నా.. రాజ్యాంగాన్ని మాత్రం అందరూ గౌరవించాల్సిందేనని స్పష్టంచేశారు. విశ్వాసాల ముసుగులో దాడులు, హత్యలు చేస్తే రాజ్యాంగం.. చట్టాలు ఎందుకని నిలదీశారు..? అందుకే దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయిపై సుప్రీం కోర్టులో జరిగిన దాడిని, దళితులందరిపై జరిగిన దాడిగా పరిగణిస్తూ.. దళితుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా జరగని నిరసన ర్యాలీ హైదరాబాదులో జరుగుతుందని, కుల, మత, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, ఎమ్మేస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఉద్యోగ సంఘం నాయకులు మల్లేపాక వెంకన్న, సీనియర్ నాయకులు మేడి శంకర్ మాదిగ, కొమిరే స్వామి మాదిగ, కూరపాటి కమలమ్మ మాదిగ, పోలే యాదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

చుట్టూ ఉన్న లోతట్టు ప్రాంతాలను ఆర్డిఓ వెలమ శేఖర్ రెడ్డి తదితర అధికారులతో కలిసి పరిశీలించారు. చెరువు నిండిన తర్వాత చుట్టూ పక్క కాలనీల్లో నీళ్లు రాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మొత్తం ఈ తుఫాన్ ప్రభావం ఇంకో రెండు, మూడు రోజులు ఉన్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం మొత్తం కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. జిల్లాలో వర్షాలకు చెరువులు నిండి అలుగును పోస్తుండడం, పలు చోట్ల వాగులు పొంగి ప్రవహించడంతో లోలెవల్ రోడ్లు నీట మునిపోయాయన్నారు. ప్రజలు ఎవ్వరు కూడా వాహనాలతో సాహసాలు చేయవద్దని, వాగులు, వంకలు దాటవద్దని హెచ్చరించారు. జిల్లాలో నిండిన చెరువులు, వాగుల్లో చేపల వేటకి వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.

తుఫాన్ ప్రభావంతో గ్రామాలలో పాత ఇండ్లలో నివసించే వారిని



సమీపంలో ఉన్న సురక్షిత ప్రాంతాలకు తక్షణమే తరలించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ వెంట చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, నీటిపారుదల శాఖ మనోహర్, డి ఈ రాజవర్ధన్ రెడ్డి, మండల తహసీల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఆర్ ఐ లు కొప్పుల సుధాకర్ రావు, బాణాల రాంరెడ్డి, సంబంధిత అధికారులు, ఫైర్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది



ఉన్నారు.



# ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి



**నాంపల్లి, అక్టోబర్, 29,(ప్రజా జ్యోతి):**

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు.డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ వాటిని కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందుల గురి చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ తో పెండింగ్లో ఉన్నాయని అన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని తెలిపారు. స్కాలర్షిప్ మీరిచ్చే భిక్ష కాదు అది మా హక్కు అన్నారు.

# అన్నదాతను నిండా ముంచిన మొంథా తుఫాన్

**చేతికొచ్చే పంటలను నేల పాలు చేసిన అకాల వర్షాలు**

**నీట మునిగిన పంటలను చూసి కన్నీటి పెడుతున్న రైతులు**

**ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతులు వేడుకోలు**

**పాలకవీడు, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):**

మొంథా తుఫాన్ పాలకీడు మండల వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది.మండల పరిధిలో గత రెండు రోజులుగా కురిసిన ఆకాల వర్షాలకు వరిపైరు నేలకొరిగింది. రైతుల కష్టాన్ని మట్టిపాలు చేసింది. కోతదశలో ఉన్న పంటలను అకాల వర్షం నీటితో మునగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం, అధికారులు క్షేత్ర స్థాయిలో మండలంలోని అన్ని గ్రామాల్లో పంటలను పరిలించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని వేడుకుంటున్నారు. గతవారం రోజులుగా పొడి వాతావరణం ఉండడంతో రైతులు కోత పనులను ప్రారంభించారు. ఆకాల నర్షాలు వరిని తడిసిముద్దచేశాయి. తేమ ఎక్కువగా ఉండటంతో నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. మండలంలోని పాలకీడు, అలింగాపురం,కోమటి కుంట, జానపహాడ్,గుడుగుంట్లపాలెం, తదితర గ్రామాల్లో, వరిపొలాలు నీటిలో మునిగాయి.ఒక్క నెల రోజులు ఐతే పంట చేతికొచ్చే టైం లో మూడు నెలల కష్టానికి వచ్చిన పంట ఇప్పుడు కండ్లముందే పాడవుతుందేమోనన్న భయంతో వెంటాడుతోంది. వర్షాలు ఇలాగే కురిస్తే నష్టాలు మరింత పెరిగే అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో మండలంలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటి ల్లినట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేయించి పరిహారం అందించాలని, బాధిత రైతులను ఆదుకోవాలని రైతు సంఘ నాయకులు కోరుతున్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నాట్కో కార్మికుల సమస్యల సామరస్య పరిష్కారం

**నాగార్జునసాగర్,అక్టోబర్ 29 ప్రజా జ్యోతి**





రెండు నెలలుగా నాగార్జునసాగర్ లోని నాట్కో ఫార్మా కంపెనీలో క్యాజువల్ లేబర్ గా పని చేస్తున్న కార్మికుల పలు విధాలుగా నిరసన వ్యక్తం చేస్తూ తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనలో భాగంగా బుధవారం నాడు సిపిఎం పార్టీ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అధ్యక్షతన ఫార్మా కంపెనీ



యాజమాన్యం లక్ష్మీనారాయణ,వీరనారాయణ,రంజిత్, నారాయణలతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలను సామరస్య వాతావరణంలో పరిష్కరించినట్లుగా సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. బుధవారం నాగార్జునసాగర్ లోని నాట్కో ఫార్మా యాజమాన్యంతో చర్చలు జరిపిన అనంతరం మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి,సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి లు మాట్లాడుతూ నాగార్జునసాగర్ కు చెందిన నాట్కో క్యాజువల్ కార్మికులు రెండు నెలలుగా తమ డిమాండ్ల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఇప్పటికే రెండు మూడు సార్లు నాట్కో ఫార్మా కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి చివరగా బుధవారం నాడు నాట్కో ఫార్మా యాజమాన్యంతో శాంతియుత వాతావరణంలో సామరస్యంగా క్యాజువల్ కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి ఒప్పందం కుదిరింది అన్నారు.పర్మినెంట్ ఉద్యోగుల తో పాటు క్యాజువల్ కార్మికులకు కూడా సెలవులు,బీమా,బోనస్,ఎడ్యుకేషనల్ అలవెన్స్,ఈ ఎస్ ఐ సౌకర్యాన్ని కోల్పోతున్న కార్మికులకు మెడికల్ క్లైమ్ వర్తింపు అయ్యే విధంగా బెనిఫిట్స్ ల తో పాటు సమ్మెలో పాల్గొన్న రెండు నెలల వేతనాలు కూడా చెల్లించి విధంగా యాజమాన్యం ఒప్పుకుందన్నారు. దీనితోపాటు ఫార్మా కంపెనీలలో అవసరం ఉన్న యూనిట్లలో భవిష్యత్తులో క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేసే అవకాశం కూడా ఉందన్నారు.వీరితోపాటు సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె బషీర్,నాట్కో ఫార్మా క్యాజువల్ కార్మిక నాయకులు జటావత్ అనిల్,పి అంజి,కత్తి శీను,రంగా తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా నదిలో గల్లంతైన వలలు పడవలు

## ఏడాదిలోనే రెండుసార్లు గల్లంతు

## ప్రభుత్వం వలలు కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవాలి

## మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ

**నాగార్జునసాగర్ అక్టోబర్ 29 ప్రజాజ్యోతి**



నాగార్జునసాగర్ లో మొంథా తుఫాను ప్రభావం తో కృష్ణా నదిలో గల్లంతైన మత్స్యకారుల వలలు పడవలు,బుధవారం నాగార్జునసాగర్ మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మొంథా తుఫాను తీవ్రంగా కొనసాగుడంతో నాగార్జున సాగర్ హిల్ కాలనీలో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో కృష్ణమ్మ అలలు భారీగా ఎగిసపడడంతో మంగళవారం సాయంత్రం నుంచి కృష్ణ నదిలో చేపల వేటకు వెళ్లేందుకు వీలు కాకపోవడంతో బుధవారం సాయంత్రం నది ప్రాంతం వద్దకు వెళ్లి చూడగా నదిలో చేపల కోసం వేసిన వలలు అలాగే నది ఒడ్డున పెట్టిన వలలు పడవలు మర బోట్లు గల్లంతయినట్లు తెలిపారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ మాట్లాడుతూ నాగార్జునసాగర్ కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో చేపల వేట చేస్తూ సుమారు రెండు వేల మంది మత్స్యకారులు జీవనం కొనసాగిస్తున్నామ న్నారు,ఈ ఏడాది లో ఆగస్టు నెలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు రావడంతో ఆ వరద తాకిడికి మత్స్యకారుల వలలు పడవలు కృష్ణా నదిలో గల్లంతయ్యాయి,మరల మంగళవారం సాయంత్రం వచ్చిన మొంథా తుఫాను కారణంగా మరోసారి భారీగా వలలు పడవలు అలల తాకిడికి గల్లంతయ్య అన్నారు,ఈ ఏడాదిలో రెండుసార్లు వలలు పడవలు గల్లంతు కావడంతో మరింత ఆందోళనకు గురయ్యామన్నారు,ఈ నేపథ్యంలో ప్రభుత్వం మత్స్యశాఖ అధికారులు స్పందించి నష్టపోయిన మత్స్యకారులకు వలలు పడవలు,అందించి మా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు,ప్రతి ఏడాది కృష్ణానదిలో అనేకమంది వలలు పడవలు కోల్పోతున్నాం,గత ఏడాదిలో మత్స్యకారుల సంగం ఇంజన్ బోటు నదిలో గల్లంతయింది,కానీ మత్స్యశాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎలాంటి స్పందన లేదు,కనీసం ఈసారైనా మా మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలి ఆయన అన్నారు,వలలు పడవలు కోల్పోయిన వారు,వలలు పడవలు కోల్పోయిన వారు ముసలయ్య,వలలు నాలుగు,పడవ ఒకటి,చిట్టిబాబు నాలుగు వలలు పడవ ఒకటి,అప్పలరాజు వలలు మూడు పడవ ఒకటి,సత్యరావు నాలుగు వలలు పడవ ఒకటి,రాజు రెండు వలలు పడవ, నాగరాజు మూడు వలలు పడవ ఒకటి,దేవుడు నాలుగు వలలు పడవ ఒకటి,యేసు మూడు వలలు పడవ మసేను నాలుగు వలలు పడవ ఒకటి,రాజు పడవ ఒకటి,కాషరావు ఐదు వలలు పడవ ఒకటి,నూకరాజు రెండు వలలు,జగ్గా ఐదు వలలు పడవ ఒకటి,రాజారావు వలలు పడవ,కొండ వలలు పడవ,సాంసంగ్ వలలు పడవ,అమ్మోరు వలలు పడవ, శివ,శ్రీను,తదితరులు.



# దళితుల భూమి కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### కులం పేరుతో దూశిస్తున్న వ్యక్తులపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### దళితుల ఉల్వాల పంట పొలం నాశనం చేసిన వ్యక్తులపై వ్యవసాయం చట్టం యాక్ట్ ప్రకారం కేసు లు నమోదు చేయాలి

### ఎస్సి ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయనున్న బాధితులు

### దళితులపై జరిగిన దాడిని ఖండించిన ఎస్సి ఎస్టీ విజిలెన్స్ కమిటీ ప్రతినిధులు

**భువనగిరి,అక్టోబర్ 29**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం లోని రాయగిరి, గ్రామం లో కీ శే,తోట రామయ్య కు సర్వే నెంబర్ (177/లూ,1)..లో 2ఎకరాలు 10గుంటలు భూమి ఉంది.గత కొద్ది,సంవత్సరాలుగా దళితులు కాస్తూ కబ్జా కలిగి ఉన్నారు.నూతన పాస్ బుక్కులు,కూడ మంజూరు అయ్యాయి.గత కొద్దిరోజుల క్రితం పొలం లో ఉల్వల పంట వేసుకొని సాగు



చేసుకుం టున్నారు.నిన్న హటాత్తుగ శివకాంత్ చంద్రకాంత్ మరియు అతడి అనుచరులు కొంతమంది రౌడీ షీటర్లను తీసుకొని,వచ్చి పొలం కబ్జా చేయడానికి ప్రయత్నం చేసారు.పంట పొలం నాశనం చేసి పొలంలోనే కుర్చీలు వేసుకొని దర్జాగా కూర్చొని మద్యం సేవించారు.ఆడ వాళ్ళం అని కూడ చూడకుండా మాదిగ లంజెల్లారా మీరు ఇక్కడినుండి వెళ్లిపోండి,లేకుంటే ఇదే భూమిలో పాతేస్తాం మమ్ములను ఎవ్వరు చేయలేరని మమ్మల్ని కులం పేరుతో తీవ్ర పరుశ పదజాలంతో దూశించారని మా పై దాడి కూడా చేసారని బాధితులు,పట్టేదారులు శోభ టి,రేణుక ఎం,అండాలు పి లక్ష్మి,మీడియా కు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము దళితులం మా తాత తోట రామయ్య పొలాన్ని శివకాంత్ రవికాంత్ మరియు ఇతర రౌడీ షీటర్లు కొంతమంది కలిసి మా పొలాన్ని,నాశనం చేసి మమ్మల్ని కులం పేరుతో దూశించారని వెంటనే, 100నెంబర్ కు ఫోన్ చేసి పోలీసు కంప్లైంట్ ఇచ్చాము. పోలీసులు వచ్చి మమ్మల్ని రక్షణ కల్పించి మా దళితుల కు అండగా నిలబడ్డారు..మా భూమి కొలవడానికి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సర్వేయర్ ని పిలిచాము.సర్వే చేయనియకుండా అధికా రులను మరియు విలేకరులను కూడా బెదిరించారు. మేము వెంటనే రూరల్ పోలీస్ స్టేషన్ లో మరియు తహసీల్దార్ కార్యాలయం లో కంప్లైంట్ చేసాము.మా దళితుల



భూమి మా పేరు మీద పౌతిచేయాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ ని ఆర్డీఓ ని తహసీల్దార్ ని మా దళితులకు న్యాయం చేయండి.అని




వేడుకున్నారు. పౌతి కోసం 5నెలలుగా మీ సేవలో దరఖాస్తు చేసుకున్న పౌతి చేయడం లేదని అన్నారు.అదే విధంగా మా అన్న రిటైర్డ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ముసలి వ్యక్తి అని కూడా చూడకుండా కులం పేరుతో దూశించి ఆయనతో కూడ దుర్భాషలాడారని అన్నారు. అలాగే,శివకాంత్ చంద్రకాంత్ లకు 177,సర్వే నెంబర్ లో ఒక్కటే ఎకరం భూమి ఉందని వాళ్ళు 5ఎకరాలు కబ్జా చేసి కడిలు నాటుకున్నారని మేము రెవిన్యూ ఇన్స్పెక్టర్ అధికారి కి తెలియజేసిన పట్టించుకోలేదని కబ్జా దారులకు వత్తాసు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.తమకు న్యాయం చేసి పౌతి చేయగలరని కోరారు..

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాలకు రాకపోకలు బంద్

**కొండా మల్లేపల్లి, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):**

మండలంలోని నిన్నటి నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి పలు గ్రామాల్లో వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి.అయితే రెండు రోజులుగా కురిస్తున్న వర్షాలకు కొన్ని గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. రాకపోకలు బంద్ కావడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇందులో కొర్ర తండా గ్రామానికి చింతకుంట్ల ఊరుకు మధ్య ఉన్న చెరువు కట్ట తెగి నీరు ఉదృతంగా ప్రవహించడంతో గ్రామానికి పూర్తిగా రాకపోకలు బంధు అయ్యాయి.దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెపుతున్నారు. అదేవిధంగా ఉమ్మడి కోల్మంతలపాడు గ్రామం ఉప్పాగు ఉప్పంగడంతో మంత్రియ తండా, రాముని గుండ్ల తండా గ్రామాలకు రాకపోకలు ఇబ్బంది కలుగుతున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు కలగకుండా వాగులో లేవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.త్వరగా బ్రిడ్జి నిర్మించి ఇలాంటి ఇబ్బంది పునరావృతం కాకుండా శ్రీకారం చుట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని







కోరుతున్నారు. అలాగే మల్లేపల్లి పట్టణ కేంద్రంలోని ఉన్నటువంటి నల్లచెరువు కట్ట పైనుంచి వరద నీరు ప్రవహించి మల్లేపల్లి నుంచి నల్గొండ వెళ్లే రోడ్డు పూర్తిగా జలదిగ్బంధం కావడంతో ఆ నీరు పూర్తిగా గౌరీకుంట తండాల్లో ఉన్న ఇండ్లు సగం మేరకు మునిగి పోవడం జరిగింది.గతంలో అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా గాని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇప్పుడు గౌరీకుంట తండా పూర్తిగా జలదిగ్బంధమైందని తండ ప్రజలు వాపోతున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకొని మా గ్రామానికి విముక్తి కలిగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# రేపాక గ్రామంలో నీట మునిగిన ఇండ్లు సహాయ చర్యలు అందిస్తున్న పోలీస్ సిబ్బంది

**అడ్డగూడూరు అక్టోబర్29 (ప్రజా జ్యోతి):**

-% ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అడ్డగూడూరు మండల పరిధిలోని డి రేపాక గ్రామంలో వరద తాటికి నీట మునిగిన కొన్ని ఇండ్లు,వర్ద బాధితులను ఇండ్ల నుండి బయటికి తీసుకొస్తున్న పోలీసులు ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షం పగలు కాబట్టి ఊపిరి పీల్చుకున మామని బాధితులు.. ఇదే రాత్రి సమయంలో అయితే ప్రమాదం ముంచుకొచ్చేదని అన్నారు.డి రేపాక గ్రామానికి కూత వేటు దూరంలో ఉన్న పోతిరెడ్డి కుంట ఉదయం నుంచి కురిసిన భారీ వర్షానికి నీటి ప్రభావం తట్టుకోలేక వుప్పొంగడంతో..గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఇండ్లల్లోకి ప్రవహిస్తున్న వరద నీరు దీంతో హుటాహుటిన గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి రెండు జెసిబిలను తీసుకొని వచ్చి కూడుకుపోయిన కాలువలను మరమ్మతులు చేస్తున్న పరిస్థితిగ్రామంలో కొన్ని ఇండ్లు నీటిమునగగా వీధులన్నీ జలమయమైపోయాయి ముందస్తు చర్యలో భాగంగా అడ్డగూడూరు పోలీసు ఇతర శాఖల సిబ్బందితో కలిసి గ్రామములో ఉండి మొత్తం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.



# బీఆర్ఎస్ లో భారీ చేరికలు



**గుండాల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ బత్తిని రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన 18 కుటుంబాలకు చెందిన సుమారు 100 మంది నాయకులు బీఆర్ఎస్ లో చేరారు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎండీ. ఖలీల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, మాజీ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్,బీఆర్ఎస్ సుద్దాల గ్రామ శాఖ అధ్యక్షుడు కొండపల్లి మొగులాల్ నాయకులు బడక మల్లయ్య ఐలయ్య బిక్షం మహెూదయ్ నగేష్ వేణు తదితరులు పాల్గొన్నారు కేసీఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు రవి కుమార్ గౌడ్ తెలిపారు.

# నిరుపేదల పెళ్లికి 100 కిలోల బియ్యం సహాయం

**మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్**

**సంస్థాన్ నారాయణపురం,**



అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం వెంకంభావి తండా గ్రామానికి చెందిన నిరుపేదల కుటుంబంలో జరుగుతున్న పెళ్లికి గ్రామ మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్ 100 కిలోల బియ్యం సహాయం చేశారు. గురువారం మండల కేంద్రంలో మెగావత్ సాయిరాం లలిత దంపతుల కుమార్తె మెఘావత్ సంజన మహేష్ ల వివాహము జరగనున్నది. ఈ వివాహానికి సహాయంగా పిటిఎన్ సేవా ట్రస్ట్ చైర్మన్ పానుగోతు పాండురంగానాయక్, కుటుంబ సభ్యులు శోభ, తరుణ్ నాయక్, ఆకాష్ రాజ్ కు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపురం గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకుడు మన్నె చిత్ర సేనా రెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ఆడెపు సురేష్, నాయకులు దాస్య, సాయిరాం, లలిత, రాజేష్, లక్ష్మణ్, నాగరాజు, జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్పల్లి సిసిఏ కేంద్రంలో పత్తి కొనుగోలు నిలిపివేత

నార్కట్ పల్లి, అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి ): చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని నార్కట్ పల్లి మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో ఉన్న శ్రీ వరలక్ష్మి కాటన్ మిల్లు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు మార్కెట్ కార్యదర్శి జానయ్య తెలిపారు. ఈనెల 29 నుంచి వచ్చేనెల రెండు వరకు కొనుగోలు నిలిచి పోతాయని ఆయన పేర్కొన్నారు. రైతులు ఈ విషయాన్ని



గమనించి వాతావరణ పరిస్థితులను బట్టి మూడవ తేదీన స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. 8-12 శాతం తేమ ఉన్న పత్తిని మాత్రమే తీసుకురావాలని ప్రతి ఒక రైతు గమనించగలరని తెలిపారు.

# ఎస్ఐ అజ్మీరా రమేష్ ధైర్య సాహసాలకు సెల్యూట్

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 29, ( ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి మండలంలో భారీ వర్షాలు సైతం లెక్కచేయకుండా ప్రజల శ్రేయస్సు కోసం గత రెండు రోజుల నుండి గ్రామపంచాయతీ, రెవెన్యూ, విద్యుత్, నీటిపారుదల శాఖ అధికారులతో పాటు పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కొండమల్లేపల్లి పట్టణంతో పాటు, గౌరుకుంట తండా, బాపూజీ నగర్, ఉప్పవాగు, దోనియాల, చిన్న అడిశర్లపల్లి తదితర గ్రామాలలో భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రజలకు మూగజీవులకు ఇబ్బందులు తలెత్తకుండా తన సాహసోపేత నిర్ణయాలతో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ఇబ్బందులు రాకుండా భారీ వర్షాలతో వచ్చిన నీళ్లను తాను తడుస్తూ దగ్గర ఉండి తగు సూచనలు చేస్తూ భారీ వర్షాలతో వచ్చిన నీళ్లను దోనియాల చెరువులోకి మళ్ళించి భారీ ప్రమాదం నుండి ప్రజలను కాపాడారు. గత పది ఏళ్ల తర్వాత నిండిన నల్లకుంట నిండి ప్రమాద స్థాయికి చేరుకుందని గ్రహించి అకస్మాత్తుగా నల్లకుంట తెగితే చాలా ప్రాణ ఆస్తి నష్టం జరుగుతుందని భావించిన ఎస్ఐ అజ్మీర రమేష్ గారు రంగంలోకి దిగి నల్లకుంట నీళ్లను అలుగుద్వారా బయటికి పంపించారు. అదేవిధంగా తాత్కాలికంగా బైపాస్ నుండి కుంటలోకి నీళ్లు రాకుండా బైపాస్ ద్వారా చెరువులోకి వెళ్లేటట్టు మార్గం సుగమమం చేశారు. దీంతో చుట్టుపక్కల ప్రజలు ప్రాణాలు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్ఐ అజ్మీర రమేష్ విరోచత ధైర్యసహసాలకు ప్రజలు ముక్తకంఠంతో అభినందిస్తూ ఎస్ఐ గారి సాహసోపేత నిర్ణయాలకు అభినందిస్తున్నారు. ఇలాంటి ముందుచూపు, ప్రజల భద్రతపై ప్రత్యేక చొరవ చూపిన రియల్ హీరోగా ఎస్ఐ అజ్మీరా రమేష్ గారిని ప్రజలు కీర్తిస్తున్నారు.పోలీసులు అంటేనే



కొంతమంది అదో విధంగా భావిస్తారు కానీ శాంతి భద్రతల పర్యవేక్షణలో బిజీ జీవితాలను గడుపుతూ సమాజంలో పోలీసులు పాత్ర చాలా ముఖ్యమైనది ఒకవైపు తమ కుటుంబాన్ని చూసుకుంటూ, ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారు. అక్రమాలపై ఉక్కుపాదం మోపుతూ రాత్రి పగలు అనక సమాజ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలు పణంగా పెట్టి శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారు. ఖాకీలంటే కఠినమైన మనసే కాదు, మంచి మనస్సు కూడా కలిగిన వారమని నిరూపించిన కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీర రమేష్.

# నడిగూడెం లో భారీ వరద. సహాయక చర్యలో చైర్ పర్సన్ తిరుపతమ్మ.

**నడిగూడెం, అక్టోబర్ 29,ప్రజా జ్యోతి:**

మంగళవారం రాత్రి నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు పూర్తిగా నేలమట్టం కావడంతో రైతన్న కన్నీరు మున్నీరు అవుతున్నాడు గ్రామాలలో మునక ప్రాంతాలలో ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు కలవట్లు పూర్తిగా తెగిపోవడంతో వరద తీవ్రతకు రాకపోవలకు అంతరాయం ఏర్పడింది నడిగూడెం మండల కేంద్రంలో ఎగువ పంట పొలాలు చెరువుల నుండి బస్టాండ్ చెరువు కు భారీగా వరద రావడంతో ఎప్పటిలాగే దిగువ సారంగయ్య చెరుకు వెళ్ళు ప్రధాన కాలువ నుండి నీటి ప్రభావం ఎక్కువగా ఉండటంతో బీసీ కాలనీ ఎస్సీ కాలనీ తో పాటు సగం ఊరు నీటిలో మునిగిపోయింది

గ్రామం మీదకు వరద తాకిడి రాకుండా జెసిబి సహాయంతో



స్థానికులతో కలిసి చాకిరాల రత్నవరం వెళ్ళు రహదారికి గండిపెట్టించి దిగువకు నీళ్లు వెళ్లే విధంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ సహాయక చర్యలు చేపట్టారు. అధికారులకు సమాచారం ఇచ్చి అధికారితో కలిసి వరద ప్రాంత లో పర్యటించారు తాసిల్దార్ రామకృష్ణారెడ్డి ఎంపీడీవో మల్సూఎంపీడీవో మల్సూర్ నాయక్ర్ నాయక్ ఎస్సై జి అజయ్ కుమార్ ఆర్ ఐ గోపాలకృష్ణ %తీఅ% మల్సూర్ ఎంపీ ఓ విజయలక్ష్మి కార్యదర్శి ఉమా జిపిఓ సిహెచ్ కోటయ్య మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీను పాతకోట్ల శ్రీను మాజీ వార్డ్ నెంబర్లు లింగయ్య రాము విజయ రామారావు సురేష్ నాగరాజు అర్జున్ ప్రవీణ్ బాలాజీ నాయక్ అభిమన్యు శ్రీకాంత్ లక్ష్మయ్యదనా చారి నవీన్ శ్రీను సందీప్ విజయ్ ఆనంద్ భాను సతీష్ గోపి రియాజ్ అక్రమ్ కిషోర్ రఫీ దనాచారి సందీప్ తదితరులు ఉన్నారు

# వర్షం కారణంగా రాకపోకలు బంద్

## కల్వర్టు బ్రిడ్జిలు లేక ఇబ్బందులు

**అడ్డగూడూరు అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):%-**

అడ్డగూడూరు మండల పరిధిలోని గోవిందపురం అడ్డగూడూరు వెల్దేవి మానాయకుంట గ్రామల మరియు వెల్దేవి అజింపేట గ్రామాల మధ్య గత రెండు మూడు రోజులుగా కురుస్తున వర్షాల కారణంగా రాకపోకలు బందు దీనికి కరణం కల్వర్టుల వద్ద హైలెవల్ బ్రిడ్జి లేక నిటి ప్రభావం భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలోఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయిన వాహన దారులు వర్షాకాలం సీజన్ వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులకు ఎటు చేరుకోవాలన ఈ రెండు కల్వర్టుల వద్ద హై లెవెల్ బ్రిడ్జి లేక ప్రయాణికులు ఎటు పోలేక గ్రామాలలో వైద్యం అందక ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు అన్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని మా గ్రామనికి రాకపోకలకు ఇబ్బంది లేకుండా తక్షణమే హైలెవల్ బ్రిడ్జి పనులు చెప్పటాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# దళారి వ్యాపారులకు అడ్డగా మారిన మునుగోడు వ్యవసాయ మార్కెట్ యార్డ్...

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి ..




**మునుగోడు, అక్టోబర్, 29,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని రైతులకు ఉపయోగపడాల్సిన మార్కెట్ యార్డ్ నిబంధనలకు విరుద్ధంగా దళారు వ్యాపారులకు అడ్డాగా మారిందని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం ఆరోపించారు . బుధవారం అమరవీరుల స్మారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనాలకు విరుద్ధంగా దళారులకు కొమ్ముకాసే దళారు వ్యాపారులకు మార్కెట్ యార్డును లీజుకి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు..? నిబంధనాలను ఉల్లంఘించి దళారులకు లీజుకు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో కురుస్తున్న అకాల వర్షాలకు పత్తి , వరి పంట సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం రెవిన్యూ వ్యవసాయ శాఖ అధికారుల తో పంట వివరాలను సేకరించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్దకు అమ్ముకునేందుకు తీసుకువచ్చిన వరి ధాన్యమును కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ను వర్షానికి తరవకుండా భద్రపరచుకునేందుకు పట్టాల సౌకర్యము కల్పించాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం తడిచిన మొలకొచ్చిన ప్రభుత్వమే బాధ్యత వయించి ధాన్యమును కొనుగోలు చేయాలని అన్నారు . పండించిన వరి పత్తి పంటను అమ్ముకునేందుకు సీసీఐ, ధాన్యం కొనుగోలుకు కేంద్రాలకు వచ్చిన రైతులను తేమ , తాలు , రంగు సాకులతో రైతులను ఇబ్బంది కలిగిస్తే పెద్ద ఎత్తున రైతులతో ఉద్యమాలను చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సీసీఐ, దాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలను ప్రారంభించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, పగిళ్ల మధు , ఎట్టయ్య, కొంక రాజయ్య , పగిళ్ల యాదయ్య, ఎర్ర లింగయ్య తదితరులు ఉన్నారు.

# అతి త్వరలో గొర్రెల దొంగలను పట్టుకుంటాం .. రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్

**భువనగిరి,రూరల్ అక్టోబర్ 29**



(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా,భువనగిరి మండలం,వడపర్తి గ్రామానికి చెందిన మెడ బోయిన మహేష్ (వయస్సు: 27,సంవత్సరాలు) భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం,ఫిర్యాదుదారుడు తన తండ్రి మెడబోయిన బాలయ్య తో కలిసి,గొర్రెల కాపరి వృత్తితో పాటు,వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. 28.10.2025 న ఉదయం సుమారు 11:00 గంటల ప్రాంతంలో గొర్రెల మందను గ్రామ శివారులోని మేతకు తీసుకెళ్లి,సాయంత్రం 7:30 గంటల ప్రాంతంలో తిరిగి తమ వ్యవసాయ భూమిలో ఉన్న గొర్రెల,షెడ్ లో తోలారు. అనంతరం వారు వ్యవసాయ బావికి వెళ్లి పాలను పిండుకొని,రాత్రి పూట ఇంటికి వెళ్లారు.తరువాతి రోజు 29.10.2025 ఉదయం సుమారు 05:00 గంటలకు గొర్రెల షెడ్ కు వెళ్ళి చూసే సరికి మొత్తం,45 గొర్రెలు కనిపించకపోవడంతో చుట్టుపక్కల,వెతికినా ఆ గొర్రెలు దొరకలేదు.అనంతరం గొర్రెల షెడ్ వద్ద,ఉన్న సీసీటీవీ ఫుటేజీ పరిశీలించగా, 28-10-2025,రాత్రి 7గంటల 50,ని ప్రాంతంలో గుర్తు తెలియని దొంగలు గొర్రెలను దొంగలించినట్లు,ఫుటేజీలో గమనించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నామని భువనగిరి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం,అనిల్ కుమార్ తెలిపారు.

# ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

## అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దు

## తాహసిల్దార్ లావూరి మంగ



**మఠంపల్లి అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)**

మొంథా తుఫాన్ ప్రభావంతో మఠంపల్లి మండల వ్యాప్తంగా భారి నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినది ఈ మేరకు సూర్యాపేట జిల్లాకు రెయిన్ అలర్ట్ ప్రకటించడం జరిగింది.కావున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని తహసిల్దార్ మంగ విజ్ఞప్తి చేశారు.ఎక్కడైనా రోడ్లపై నుండి నీటి ప్రవాహం ఉదృతంగా ఉంటే అలాంటి కల్వర్టులు, వంతెనలు దాటవద్దు ప్రమాదాల బారిన పడవద్దు అని కోరారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు అంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు .ప్రమాదాలు స్థలాలు నాళాలు,వంతెనలు, కల్వర్టు ల వద్ద జాగ్రత్త వహించాలన్నారు.మండలంలోని చౌటపల్లి గ్రామ శివారులోని ఉన్న చెరువును వరద నీరు వంతెనలపై నుండి ప్రవహిస్తుందని వాహనా లతో వంతెనలు దాటవద్దు అని కోరారు.ఆమె వెంట ఆర్ఐ లు జాని,శివ,పంచాయతీ కార్యదర్శి విజయ,జిపిఓ, గ్రామస్తులు ఉన్నారు.

# జిల్లా కౌన్సిల్ సమావేశం విజయవంతం చేయండి

## -పాల్గొననున్న సిపిఐ జాతీయ రాష్ట్ర కార్యదర్శులు

## -సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**హుజూర్ నగర్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)**

హుజూర్ నగర్ పట్టణంలో నేడు జరుగు సిపిఐ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి




కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సిపిఐ ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.సిపిఐ జాతీయ కమిటీ నిర్ణయాలను విస్తృత కౌన్సిల్ సమావేశంలో సభ్యులకు తెలియజేస్తారన్నారు. కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి,పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, జడ వెంకన్న,ఇందిరాల వెంకటేశ్వర్లు,చక్రాల స్టాలిన్ ు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావంతో మండల ప్రజలు అప్పుడు మొత్తంగా ఉండాలి.. చివ్వెంల ఎస్సై మహేశ్వర్

**చివ్వెంల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి)**

:మొంథా తుఫాన్ ప్రభావంతో చివ్వేంల మండల వ్యాప్తంగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చివ్వేంల ఎస్సై మహేశ్వర్ సూచించారు.భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని ఆయన హెచ్చరించారు.ఎస్సై మహేశ్వర్ మాట్లాడుతూ వాగులు,వంకలు,నీటితో నిండిన రహదారులు దాటకండి.కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లను వెంటనే ఖాళీ చేయండి.విద్యుత్ పోల్స్,వైర్ల దగ్గరికి వెళ్ళరాదు.చెట్ల కింద నిలబడి ఉండకండి. వర్షం నీరు ఇళ్లలోకి వస్తే వెంటనే సురక్షిత




ప్రదేశాలకు వెళ్లండి అని ప్రజలకు సూచించారు.అలాగే మండల ప్రజలు పోలీసులు ఇచ్చిన సూచనలు పాటించి,ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే చివ్వేంల పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## భారీ వర్షాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గుండాల అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**

ఋతుపవనాలకు తోడు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఏకధాటిగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్వో హరికృష్ణ ఎస్సై తేజంరెడ్డి ప్రజలకు సూచించారు వర్షం పెరిగే అవకాశం ఉంది నీటి



ప్రవాహాలను ఎట్టి పరిస్థితులలో దాటడానికి ప్రయత్నించవద్దని రాగల మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందువలన గ్రామాలలోని ప్రజలు ఎవరు కూడా అనవసరంగా బయటకు తిరగవద్దు ప్రయాణం చేయవద్దని శిథిలావస్థల ఇండ్లలో నివసించకూడదని తెలిపారు శిధిలావస్థలో నివసించిన వారిని గుర్తించి సురక్ష ప్రదేశాలకు తరలించాలని చెరువుల వాగుల వద్దకు ఎవరు వెళ్ళకూడదని సిబ్బంది అందరూ తగు జాగ్రత్తలు తీసుకుని విధులు నిర్వహించాలని ఉన్నారు కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫర్ ముట్టుకోవద్దని పశువులను వర్షాలకు బయట వదలకూడదని సూచించారు గ్రామపంచాయతీ సెక్రటరీ గ్రామంలో డప్పు చాటు వేయించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు

# ఎడతెరుపు లేకుండా కురుస్తున్న మోంథా తుఫాన్

-అన్నదాతను నిండా ముంచిన తుఫాన్

-చేతికొచ్చే పంటలను నేల పాలు చేసిన అకాల వర్షాలు

-నీట మునిగిన పంటలను చూసి కన్నీటి పెడుతున్న రైతులు

-ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతులు వేడుకోలు

-సబ్ స్టేషన్ లోకి వచ్చిన వరద

నిడమనూరు, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):

మొంథా తుఫాన్ నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని మండలాల పరిధిలోని వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలులు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది.నియోజకవర్గ పరిధిలో గత రెండు రోజులుగా కురిసిన ఆకాల వర్షాలకు వరిపైరు నేలకొరిగింది. రైతుల కష్టాన్ని మట్టిపాలు చేసింది. కోతదశలో ఉన్న పంటలను అకాల వర్షంనీటితో మునగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం, అధికారులు క్షేత్ర స్థాయిలో మండలంలోని అన్ని గ్రామాల్లో పంటలను పరిలించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని వేడుకుంటున్నారు. గతవారం రోజులుగా పొడి వాతావరణం ఉండడంతో రైతులు కోత పనులను ప్రారంభించారు. అకాలవర్షాలు వరిని తడిసిముద్దచేశాయి. తేమ ఎక్కువగా ఉండటంతో నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.నాగార్జున సాగర్ నియోజకవర్గం వ్యాప్తంగా మంగళవారం సాయత్రం నుండి బుధవారం మధ్యాహ్నం సాయంత్రం వరకు ఈదురు గాలులతో ఎడతెరిపి లేకుండా నిడమనూరు,త్రిపురారం,అనుముల, తిరుమలగిరి(సాగర్), గుర్రంపోడు, పెద్దవూర మండలాల్లో భారీ వర్షం కురుస్తుంది.పెద్దవూర మండలం పులిచర్ల గ్రామంలో ఏకంగా విద్యుత్ సబ్ స్టేషన్ లో వరద నీరు వచ్చి చేరింది.దీంతో రాత్రి నుండి విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడింది. నియోజకవర్గం వ్యాప్తంగా వరి,పంటలు గాలి వాటుకు నేలకు వాలడంతో పాటు నేల వారిని పంట పోలాలపై నీరు పారుతున్నాయి.నిడమనూరు మండలంలోని తుపాను కారణంగా వాయిదా పోటెత్తడంతో నిడమానూరు నల్లచౌవుట చెరువు వరద నీరు ప్రవహిస్తుండడంతో చిలకల వాగు భారీగా వరద పోటెత్తడంతో వాగు ఉధృతంగా పొంగి పోర్లుతుంది.నిడమనూరు–బంకాపురం, రాజన్నగూడెం టు వెనిగండ్ల వరద నీరు రావడంతో పంట పోలాలు నీటి మునిగాయి.అదేవిధంగా



రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అదేవిధంగా తుపాను కారణంగా కురిసిన భారీ వర్షానికి ఊట్కూరు టు నందికొండవారి గూడెం రాకపోకలు నిలిచిపోయాయి.అదేవిధంగా హాలియ శివారులోని బందం వరద ఉధృతంగా ప్రవహిస్తున్నది.పెద్దవూర మండలంలో మల్లవానికుంట,చలకుర్తి,చింతపల్లి తండ,తుంగతుర్తి, నాయినవాని కుంట తండా వర్షానికి పొలాల మునిగిపోయాయి.పత్తి తడిసి ముద్దగా మారాయి.చాలా చోట్ల విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడింది.విద్యుత్ శాఖ అధికారులు స్పందించి జేసీబీ సహాయంతో వరద నీరు తొలగించారు. దీంతో రాత్రి నుండి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నారు. ఏర్పడింది. నియోజకవర్గం వ్యాప్తంగా వరి పంటలు గాలి వాటుకు నేలకు వాలాయి.ఇక పత్తి పంట వర్షానికి తడిసి ముద్దగా మారాయి. తిరుమలగిరి(సాగర్) మండలంలో బర్ల బంధ%శీ%, ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుర్రంపోడు మండల కేంద్రం నాంపల్లి రోడ్డులో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ఇంటి యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్లనే ఈ వరద నీరు ఇళ్లలోకి వస్తుందని



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పంటలు పూర్తిగా నేలకు వాలాయి పత్తి పంట కూడా తడిసి ముద్దు కావడం తో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

-చింతపల్లి తండాలో నీట మునిగిన పొలాలు

పెద్దవూర మండలం చింతపల్లి తండా గ్రామంలోని బ్రిడ్జి పైనుంచి వర్షం వరద రావడం వల్ల ప్రజలు రైతులు బయటికి వెళ్లడానికి వీలు లేకపోవడం చాలా పంట పొలాలు దాదాపు 100 ఎకరాలు వరి పొలాలు నీట మునిగాయి.వర్షానికి భూమికి ఆనుకున్నాయి ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో తుఫాన్ చాలా భయంకరంగా ఉన్నది.కాబట్టి ప్రజలు రైతులు ట్రాన్స్పారం దగ్గర వెళ్లకుండా చాలా జాగ్రత్తగా ఉండాలని, ఇంకా రెండు మూడు రోజులు భారీ వర్షాలు ఉండడంవల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.చింతపల్లి తండా వాగు పై నాగార్జునసాగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి తప్పనిసరిగా మా తండా బ్రిడ్జిని శాంక్షన్ చేయాలని ఈ విషయం ఎంఎల్ ఏ దృష్టికి తీసుకెళ్ళామని, ప్రజలు తెలిపారు.

-నీట మునిగిన పంటలను చూసి కన్నీటి పెడుతున్న రైతులు

వరిపొలాలు నీటిలో మునిగాయి.ఒక్క నెల రోజులు ఐతే పంట చేతికొచ్చే టైం లో మూడు నెలల కష్టానికి వచ్చిన పంట ఇప్పుడు కండ్లముందే పాడవుతుందేమోనన్న భయంతో వెంటాడుతోంది.



వర్షాలు ఇలాగే కురిస్తే నష్టాలు మరింత పెరిగే అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో నిడమానూరు మండలంలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటి ల్లినట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం



తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేయించి పరిహారం అందించాలని, బాధిత రైతులను ఆదుకోవాలని రైతు సంఘ నాయకులు కోరుతున్నారు.

# తుఫాన్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

-నీట మునిగిన పంట పొలాలకు 35 వేల నష్టపరిహారం చెల్లించాలి

-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి

హుజూర్ నగర్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)

మొంథా తుఫానుతో తీవ్రంగా నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి కోరారు.బుధవారం హుజూర్ నగర్ పరిసర ప్రాంతాల్లో తుఫానుకు నీట మునిగి నేల మట్టమైన పంట పొలాలను రైతు సంఘం, ప్రజాసంఘాల బృందంతో కలిసి పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ నిన్న మొన్నటి వరకు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొన్న రైతాంగాన్ని మొంథ తుపాను తో మరో ఎదురు దెబ్బ తగిలిందని అన్నారు. వ్యవసాయ,రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని కోరారు. వర్షానికి రైతులకు ఎకరాకు 35 వేలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.పంట పొలాలను పరిశీలించిన వారిలో కౌలు రైతుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను,రైతు సంఘం జిల్లా నాయకులు రేపాకుల మురళీ,జిఎం పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకటనారాయణ,రైతు సంగం నాయకులు చిన్నం వీరమల్లు, రేపాకుల వీరస్వామి, నకినబోయిన శంభయ్య, కుక్కడపు వెంకన్న, కుక్కడపు గోవిందు, నకినబోయిన కోటేశ్వరరావు,పంగా వెంకటి,గుగ్గిళ్ళ నరసింహారావు,ముసిని శంభయ్య,రైతులు బొమ్మగాని సైదులు, సామల లక్ష్మారెడ్డి, నకినబోయిన శంకర్ తదితరులు.

# నిడమనూరు ఎంపిడివో గా హిమబిందు బాధ్యతలు స్వీకరణ

నిడమనూరు, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)

:నిడమనూరు మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా హిమబిందు బుధవారం బాధ్యతలు చేపట్టారు. నిడమనూరు మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా హిమబిందు ను నియమిస్తూ నల్లగొండ జిల్లాపరిషత్ అధికారి ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన నిడమనూరు మండలానికి నూతన మండల పరిషత్ అధికారిగా హిమబిందు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి హిమబిందు మాట్లాడుతూ వర్షాకాలంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.అదేవిధంగా మండలంలోని ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్దిదారుల సమస్యలను పరిష్కరిస్తా



మన్నారు. అనంతరం మండల పంచాయితీ సెక్రటరీ లు ఎంపిడివో హిమబిందు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ ఎంపివో లింగయ్య,పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ ,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు

# వర్షపు నీటిని గుజ్జ గ్రామ కొర్లకుంట లోకి మళ్ళించాలి

**వాగుకు అడ్డంగా చెక్ డ్యాములు నిర్మించాలి**

**భూగర్భ జలాలను పరి రక్షించాలి**

**పాడైన రోడ్లను మరమ్మతు చేయాలి**

**ఎంపీడీవో కు గుజ్జ గ్రామస్తుల వినతి**

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 29, (ప్రజాజ్యోతి) : వృధాగా పోతున్న వర్షపు నీటిని కొర్లకుంట చెరువులోకి మళ్లించాలని, వాగుకు అడ్డంగా చెక్ డ్యాములు నిర్మించాలని సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామ ప్రజలు ఎంపీడీవో ప్రమోద్ కుమార్ ను కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన ప్రజలు బిజెపి నాయకుడు వెలిజాల శ్రీను ఆధ్వర్యంలో బుధవారం వాగు నీటిని పరిశీలించారు. వర్షానికి పాడైన రోడ్లను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవోని కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలోని రాచకొండ గుట్టల్లో వర్షాలు కురవడంతో వచ్చే నీరు మండల కేంద్రంలోని జానకమ్మ చెరువు, తంగడపల్లి గ్రామ చెరువులు నిండుకొని సర్వేలు గ్రామ చెరువులోకి వస్తున్నాయని, అవి కూడా నిండుకొని వాగు ద్వారా గుజ్జ గ్రామం నుంచి వృధాగా పోతున్నాయని తెలిపారు. గుజ్జ గ్రామంలోని కొర్లకుంట చెరువులోకి నీటిని మళ్ళించే మాల బుడమయ్య, నర్రి నరసింహ చేనుల వద్దనున్న పాత కాలువ ద్వారా నీటిని మళ్లీస్తే కొర్లకుంట చెరువులోకి వర్షపు నీరు చేరుకుంటుందని తెలిపారు. అలాగే వాగుకు అడ్డంగా రెండు వరద కట్టలను (చెక్ డాములు) నిర్మిస్తే గ్రామంలో భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీరు చేరుతుందన్నారు.





తాగునీటికి వ్యవసాయ పంటలకు నీటి ద్వారా ఎంతో ఉపయోగం ఉంటుందని కోరారు. అలాగే వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు.

# ఆపదంటే చాలు...రక్తం ఇచ్చేస్తాడు

**61వ సారి ప్లేట్లెట్స్ డొనేట్ చేసిన చిలుక విద్యాసాగర్**

**ఆదర్శంగా నిలుస్తున్న ఆటో డ్రైవర్**

**మిర్యాలగూడ, అక్టోబర్ 29,( ప్రజాజ్యోతి ):**



పరోపకారార్థం ఇదం శరీరం.. అన్న సూక్తి కి నిలివెత్తు నిదర్శనంగా ఉంటున్నాడు మిర్యాలగూడ పట్టణానికి చెందిన వేదశ్రీ ఆయుష్మాన్ భవ ఫౌండర్ చిలుక విజయ్ కుమార్. వృత్తిరీత్యా సామాన్య ఆటో డ్రైవర్ అయినప్పటికీ సామాజిక సేవే లక్ష్యంగా ఇప్పటికే 60 సార్లు రక్తదానం, ప్లేట్లెట్స్ దానమిచ్చి తన సుగుణాన్ని చాటుకున్నాడు. ఆపదలో ఉన్నారని ఫోన్ వచ్చిందే తడువుగా వెళ్లి రక్తాన్ని, ప్లేట్లెట్స్ ను దానం చేసి ప్రాణాలు నిలుపడంలో ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు. తాను రక్తదాతగా ఉండటమే కాక, తన స్నేహితులను రక్తదానం చేసేలా ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్నాడు. సూర్యాపేట నివాసైన శశికళ అనే పేషంట్ హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లోని ప్రముఖ హాస్పిటల్ లో బ్రెయిన్ సర్జరీ అవుతుండగా, రక్తం అత్యవసరమంటూ లయన్స్ క్లబ్ సభ్యుడు విజయ భాస్కర్ సమాచారం అందించిన వెంటనే తన మిత్రుడు కళ్యాణ్ తో కలిసి హైదరాబాద్ వెళ్లి పేషెంట్ కు రక్తదానం చేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్నాడు. రక్తదాతగా ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న విజయ్ కుమార్ ను పట్టణానికి చెందిన ప్రముఖులు అభినందిస్తున్నారు. ఇది మరికొందరికి స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షిస్తున్నారు.

# రైతులను నిండా ముంచిన మోంథా తుఫాన్

**చేతికొచ్చే పంటలను నేల పాలు చేసిన అకాల వర్షాల**

**రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని**

**మునుగోడు, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):**

మొంథా తుఫాన్ మునుగోడు మండల పరిధిలో రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు గత రెండు రోజులుగా కురిసిన ఆకాల వర్షాలకు వరిపైరు నేలకొరిగింది. రైతుల కష్టాన్ని మట్టిపాలు చేసింది. కోతదశలో ఉన్న పంటలను అకాల వర్షం నీటితో మునగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం, అధికారులు క్షేత్ర స్థాయిలో మండలంలోని అన్ని గ్రామాల్లో పంటలను పరిలించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని వేడుకుంటున్నారు. గతవారం రోజులుగా పొడి వాతావరణం ఉండడంతో రైతులు కోత పనులను ప్రారంభించారు. ఆకాల వర్షాలు పత్తి వరిని తడిసిముద్దచేశాయి. తేమ ఎక్కువగా



ఉండటంతో నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. మండలంలోని పలు ప్రాంతాలు గ్రామాల్లో, వరిపొలాలు పత్తి పంటలు నీటిలో మునిగాయి.ఒక్క నెల రోజులు ఐతే పంట చేతికొచ్చే టైం లో మూడు నెలల కష్టానికి వచ్చిన పంట ఇప్పుడు కండ్లముందే పాడవుతుందేమోనన్న భయంతో వెంటాడుతోంది. వర్షాలు ఇలాగే కురిస్తే నష్టాలు మరింత పెరిగే అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో మండలంలోని వరి పత్తి వివిధ పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలోఆరుగాలం నేలపాలు కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# నాయబ్ తహశీల్దార్ గా హరిచంద్ర ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

నిడమానూరు,అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):నిడమనూరు నాయబ్ తహశీల్దార్ గా అధికారిగా హరిచంద్ర ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సూర్యాపేట జిల్లా నుంచి నల్లగొండ జిల్లాలోని నిడమనూరు మండల నయబ్ తహశీల్దార్ గా హరిచంద్ర ప్రసాద్ ను నియమిస్తూ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన నిడమనూరు మండలానికి విచ్చేసి నూతన నయబ్ తహశీల్దార్ అధికారిగా హరిచంద్ర ప్రసాద్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని భూ భారతిలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.అదేవిధంగా మండలంలోని ప్రజాపాలనలో రెవిన్యూ పరిధిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్దిదారుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.



# చేనేత ఇక్కత్ వస్త్రాలు అద్భుతం

**– శివ శివాణి డిగ్రీ కళాశాల విద్యార్థుల హర్షం**

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)**

చేనేత ఇక్కత్ వస్త్రాల తయారీ ప్రక్రియను తెలుకునేందుకు హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కొంపల్లిలోని శివ శివాణి డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రపంచ చేనేత పర్యాటక కేంద్రమైన భూదాన్ పోచంపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా పోచంపల్లిలోని కళా పునర్వి చేనేత హ్యాండ్లూమ్ యూనిట్ ను సందర్శించి రంగులు అద్దటం, అక్కడి మగ్గాలను, నూలు పోగు



మగ్గంపైకి ఎలా వస్తుంది, చిటికీల తయారీ, చేనేత కార్మికులు చీర తయారీ ఎలా చేస్తున్నారు అనే విషయాలను అక్కడి కార్మికులను, కళా పునర్వి వ్యవస్థాపకులు సాయిని భాస్కర్, సాయిని భరత్ లను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేనేత కళాకారుల కళాత్మక నైపుణ్యాన్ని చూసి అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. మమత, ఫాకల్టీ జి. వెంకటేష్, టి. గౌతమి, కళా పునర్వి వ్యవస్థాపకులు సాయిని భాస్కర్, సాయిని భరత్ పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు, మద్యం డ్రగ్స్ సమాజాన్ని దెబ్బతీస్తున్నాయి

### రాష్ట్రంలోని ప్రతి గల్లీలో బెల్ట్‌షాపులు పెరిగి మద్యం ఏరులై పారిపోతోంది

### మత్తు పదార్థాలను సేవించే యువకులు చెడు తొవ్వ పడుతున్నారు

### అనేకమంది తప్పుడు మార్గాలకు వెళ్తున్న దుస్థితి

### మద్యం కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు

### ఐద్వా కేంద్ర నాయకురాలు పుణ్యవతి

**నల్గొండ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)**



మాదక ద్రవ్యాలు మహిళలపై, సమాజంపై పెరుగుతున్న ప్రభావం ఆందోళనకరం అని ఐద్వా కేంద్ర నాయకురాలు పుణ్యవతి అన్నారు.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్న సందర్భంగా నల్లగొండ పట్టణ కెద్రంలోని యుటిఎఫ్ భవనంలో జరిగిన సెమినార్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర నాయకురాలు పుణ్యవతి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు, మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని క్రమంగా దెబ్బతీస్తున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్తు పదార్థాల నియంత్రణలో పూర్తిగా వైఫల్యం చెందాయని, రాష్ట్రంలోని ప్రతి గల్లీ గల్లీలో బెల్ట్‌షాపులు పెరిగి మద్యం ఏరులై పారిపోతోందని ఈ పరిస్థితుల్లో మంచినీళ్లు దొరకడం కష్టమవుతున్నా, మద్యం మాత్రం ఎక్కడైనా సులభంగా లభిస్తోంది అని పేర్కొన్నారు. కల్తీ మద్యం కారణంగా అనేకమంది ప్రాణాలు డ్రగ్స్ నియంత్రణలో పోలీసులు,పోలీసులు, నిఘా సంస్థలు వైఫల్యం చెందాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్,గంజా వంటి మత్తు పదార్థాలను సేవించే యువకులు,ఎ పురుషులు మహిళలపై అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, చిన్నారుల నుండి వృద్ధుల వరకు అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వితంతువులుగా మారిన మహిళలు తమ పిల్లలను పోషించుకోలేక, అనేకమంది తప్పుడు మార్గాలకు వెళ్తున్న దుస్థితి ఉంది అని ఆమె అన్నారు. అలాగే సోషల్ మీడియాలో విచ్చలవిడిగా అశ్లీలత వ్యాప్తి చెందుతూ యువతను దారి తప్పిస్తోందని, వీటిని అరికట్టేందుకు సమాజం బలమైన ఉద్యమాలతో ముందుకు రావలసిన అవసరం ఉందని పుణ్యవతి పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ స్థాయిలో మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్నదని, ఇక గ్రామీణ స్థాయి వరకు ఈ ఉద్యమాలను విస్తరించి మహిళలను చైతన్యవంతులను చేసి, ఈ రుగ్మతలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ పాతూరి గోవర్ధన ఎండి సుల్తానా మేకల వర్ణ ఉమా వెంకటమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కన్నెర్ర జేసిన ప్రకృతి... మొంథా తుపాన్ తో తీవ్ర నష్టం

### నాంపల్లి తహసీల్దార్

### గూగులోత్ దేవా సింగ్ వెల్లడి

**నాంపల్లి, అక్టోబర్, 29 (ప్రజా జ్యోతి):**



మొంథా తుఫాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు బుధవారం మండలంలోని భారీ వర్షాలు , వరద ప్రభావిత ప్రాంతాలు ముష్టిపల్లి, తుమ్మలపల్లి, తిరుమలగిరి, రాందాస్ తండా, నాంపల్లి కేజీబీవీ పాఠశాల,పెద్దాపురం మోడల్ స్కూల్ ను నాంపల్లి మండల తహసీల్దార్ గూగులోత్ దేవా సింగ్ సందర్శించి, పరిశీలించారు. తుమ్మలపల్లి, ముష్టిపల్లిలో పురాతన మట్టితో నిర్మించిన ఇళ్లు భారీ వర్షానికి తడిసి కూలిపోయాయి.తిరుమలగిరిలో ఇళ్లలోకి నీళ్లు చేరాయి. రాందాస్ తండాలో శేసీలేటు వాగు, ముష్టిపల్లిలో వాగు పొంగిపొర్లు ఉండటంతో రాకపోకల రవాణా బంద్ జరిగింది. తహసీల్దార్ ,నాంపల్లి పోలీసులు ముందస్తుగా వరద ప్రాంతాలకు చేరుకొని ప్రజలను అప్రమత్తం చేశారు. పరిశీలించని వరద ప్రాంతాలను గురువారం పరిశీలిస్తామని, హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించిన ప్రకారం మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు వృద్ధులు బయటికి రావద్దని, అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళాలని సూచించారు. తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శులు వెల్లడించారు.



# రేపు గ్రీవెన్స్ రద్దు- పాఠశాలలకు సెలవు

### ప్రభుత్వ, స్థానిక సంస్థల మరియు ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలకు సెలవు

**అక్టోబర్ 29 ప్రజా జ్యోతి**



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లో ప్రతి గురువారం ప్రజల సమస్యలను పరిష్కరించే గ్రీవెన్స్ కార్యక్రమం ను రద్దు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడొక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా లోని ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్నందున, ప్రజలు కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో ఈ గ్రీవెన్స్ ను రద్దు చేయడం జరిగిందని, తదుపరి వచ్చే గురువారం గ్రీవెన్స్ యధాతధంగా ఉంటుందని అన్నారు. భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రేపు అనగా 30/10/2025 ప్రభుత్వ, స్థానిక సంస్థల మరియు ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించనైనది.

# గర్భిణీ లు ముర్రు పాల ఆవశ్యకత తెలుసుకోవాలి

### మంచి పౌష్టికాహారం తీసుకోవాలి

### శిశు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### -సి డి పి ఓ ఆర్ మమత

మిర్యాలగూడ, అక్టోబర్ 29,(ప్రజాజ్యోతి): గర్భిణీలు ముర్రుపాల ఆవశ్యకత తెలుసుకోవాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు సిడిపిఓ రేఖల మమత. బుధవారం మిర్యాలగూడ(యు) ప్రాజెక్టు పరిధిలోని గాంధీనగర్ సెక్టార్లో అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. రెండవసారి గర్భిణీగా ఉన్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పలు అంశాలపై అవగాహన కల్పించారు. బ్లడ్ శాతం ఎక్కువగా ఉండేటందుకు గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. ముర్రుపాలు శిశువుకు ఎంతో మేలు చేస్తాయని వివరించారు. దీంతోపాటు ఇటీవల కాలంలో శిశు విక్రయాలు జరుగుతున్నాయని అది తీవ్రమైన నేరమని అన్నారు. ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయత్నించినా, విక్రయించిన చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పుట్టే బిడ్డ పాప అయినా, బాబు అయినా సమానంగా చూడాలని, లింగ వివక్ష చూపరాదని కోరారు.



ఆడపిల్లల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిందని వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ మహమ్మద్ నజీమా బేగం, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్ టి. అరుణ, గర్భిణీలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**– బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**




**మిర్యాలగూడ, అక్టోబర్ 29,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో చేతికొచ్చిన పంటలు నీటిపాలై అన్నదాతలు కన్నీటి పర్వతం అవుతున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పులు చేసి సాగుచేసిన వరి,పత్తి పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫాను ప్రభావంతో నేల రాలిపోతున్నాయని, దీంతో రైతులు తీవ్ర నష్ట పోయారని,వారి పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# వర్షాలతో అన్నదాతల కష్టం... నేలపాలు



**అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి**

**– బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)**

మండలంలోని పలు ప్రాంతాలలో గతకొన్ని రోజులుగా కురిసిన అకాల వర్షాలకు చేతకి వచ్చిన వరి పంట నేలకు వరగి నీటిలో మునుగుతు అన్నదాతల కష్టం నేలపాలు అవుతుంది. రైతు అరుగాలం పండించిన పంట తీరా చేతికొచ్చే సమయాన నేలాపాలు కావటంతో రైతన్నలు కన్నీటి పర్యంత మవుతున్నారు. వెంటనే ప్రభుత్వం, సంబంధిత అధికారులు అన్ని గ్రామాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి వారికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూడాలని బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల పాటు ఉన్న ఈ తుఫాన్ ప్రభావంతో ఈనష్టం ఇంకా ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నది. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి పంటల నష్టాలను అంచనా వేసి, కౌలు రైతులు, రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఎకరానికి కనీసం 20వేల రూపాయలు నష్ట పరిహారం ప్రభుత్వం నుండి ఇచ్చేలా అధికారులు ప్రయత్నించాలని అన్నారు. అలాగే ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం కుడా పూర్తిగా తడిసి పోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**హాలియా,అక్టోబర్29(ప్రజా జ్యోతి)**

మొంథా తుఫాన్ తీవ్రత కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అనుముల మండల హాలియా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హాలియా ఎస్ ఐ.సాయి ప్రశాంత్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుముల మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకి రాకూడదని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కరెంటు స్తంభాలను ముట్టుకో రాదన్నారు. విద్యుత్ అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి కరెంటు పనులు చేయకూడదన్నారు. పాత ఇండ్లలో నివాసం ఉండకూడదన్నారు. ముఖ్యంగా పట్టణ కేంద్రంలోని ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రోడ్లపై ప్రయాణించేటప్పుడు గుంతలను గమనించి ప్రయాణించాలన్నారు. చిన్నారులు వృద్ధులు వాహనదారులు రైతులు బయటకి వెళ్లరాదన్నారు. భారీ వర్షాలతో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏదైనా అత్యవసరమైతే డయల్ 100 నంబర్ కి సమాచారం అందించాలన్నారు.




# నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

**జలాశయానికి 4,29,442 క్యాసుక్కుల ఇన్ ఫ్లో**

**నిండుకుండలా జలాశయం నీటిమట్టం**

**నాగార్జునసాగర్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద ప్రవాహం కొనసాగుతూ ఉండడంతో ప్రాజెక్టు అధికారులు బుధవారం సాయంత్రానికి 8 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు,రాష్ట్రంలో మొంథా తుఫాను ప్రభావం తో అటు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ,కర్ణాటక,ఒడిశా రాష్ట్రాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 4,29,442 క్యాసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది,ప్రస్తుతం జలాశయం నుంచి 97,442 క్యాసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది,ఈ నేపథ్యంలో జలాశయానికి ఇన్ ఫ్లో భారీగా కొనసాగుతున్నడంతో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో 26 గేట్ల ను విడుదల చేయనున్న అధికారులు,జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 312.0450,టీఎంసీల నీరు నిల్వ ఉంది,కుడి కాలువ ఎడమ కాలువ ను నీటిని నిలిపోవేశారు,జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,642,క్యాసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది ,నాగార్జునసాగర్ లో మొంథా తుఫాను కారణంగా మంగళవారం నుంచి బుధవారం సాయంత్రం వరకు ఎడతెరిపు లేకుండా వర్షం కురిసింది, పట్టణంలో భారీగా ఎదురుగాళ్లతో వాతావరణం చల్లగా మారింది మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు భారీగా వర్షం నమోదయింది ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలు ఇంటికే పరిమితమయ్యా కాలనీలలు నిర్మానుషంగా దర్శనమిచ్చాయి



# బి ఎల్ వో లవణం జానకిని అభినందించిన జిల్లా కలెక్టర్



**రామన్నపేట అక్టోబర్ ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు ,తాసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో రాములు, సమక్షంలో ఎస్ ఐ ఆర్ ఎలా చేస్తున్నారని జిల్లా కలెక్టర్ అడగగా సెల్ ఫోన్ ద్వారా పనితీరును వివరించిన బిఎల్ఓ లవణం జానకి ఈ కార్యక్రమంలో శైలజ , గాలయ్య, రాజేష్,వినీత, ఉమామహేశ్వర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : చందూరు సిఐ ఆదిరెడ్డి

చందూరు అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)




మొంథా తుఫాన్ ప్రభావంతో రానున్న రెండు రోజులు అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నల్గొండ జిల్లా చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు రోడ్లపై వెళ్లేటప్పుడు జాగ్రత్త పాటించాలి,దూర ప్రయాణాలు వెళ్లేవారు వాయిదా వేసుకోవాలని, విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల వద్ద జాగ్రత్తలు పాటించాలి. అని అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు వెళ్లాలని సూచనలు చేశారు. చిన్నపిల్లలను బయటకు పంపవద్దని అలాగే పాత గోడల వద్ద నిల్చు ఉండవద్దని రోడ్డుపై వెళ్లేటప్పుడు గుంతలలో నీళు పొలాలలో విష సర్పాలు తిరుగుతాయని తెలిపారు.

# కేజీబీవీ, జూనియర్ కళాశాలను సందర్శించిన తహసీల్దార్



**నాంపల్లి, అక్టోబర్, 29 (ప్రజా జ్యోతి):**

మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చండూరు ఆర్డీవో శ్రీదేవి ఆదేశాల మేరకు బుధవారం నాంపల్లి మండలంలోని కస్తూరిబా గాంధీ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలను నాంపల్లి తహసీల్దార్ గూగులోత్ దేవా సింగ్ సందర్శించారు. కేజీబీవీలో నీళ్లు, విద్యుత్తు, విద్యార్థుల భోజన సదుపాయం, కూరగాయల స్టాకు, వంట గదులు పరిశీలించారు. నీరు, విద్యుత్, భోజన సదుపాయం సక్రమంగా ఉన్నాయని, విద్యార్థుల బోధనకు ఆటంకం లేదన్నారు. కూరగాయల స్టాకు లేదని ,సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడినట్టు, కూరగాయలు సరఫరా చేస్తామని హామీ ఇచ్చినట్లు తహసీల్దార్, ఆర్డీవోకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ అరుణ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, వర్కర్స్ తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండండి. ఎస్సై అశోక్

మోటకొండూర్ మండల పరిధిలోని ప్రజలు భారీ వర్షాల కారణంగా అత్యవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరు బయటకు రాకూడదని ఎస్ఐ దేశెట్టి అశోక్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శిథిలవైన భవనాల్లో ఉండవద్దని విద్యుత్ వైర్లు, ట్రాన్స్ఫార్మర్లు, మోటర్లు స్తంభాలను తాకవద్దని ప్రజలకు రైతులకు సూచించారు వర్షాల ప్రభావంతో చెరువులు కుంటలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉన్నందున చిన్నారులను వృద్ధులను ఒంటరిగా బయటకు పంపించవద్దు అని అన్నారు.వర్షాలతో చెరువులు కుంటలు నిండి ప్రవహిస్తున్నందున ప్రజలందరూ పోలీసువారి సూచనలతో తమ కుటుం బాల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వర్షపు రోడ్లపై వేగంగా డ్రైవ్ చేయవద్దు అని అత్యవసర సందర్భాల్లో 100కి కాల్ చేయాలని ఎస్ఐ దేశెట్టి అశోక్ తెలిపారు.

# రేపు గ్రీవెన్స్ రద్దు- పాఠశాలలకు సెలవు

**భువనగిరి జోన్ 29 బుధవారం**

ప్రభుత్వ, స్థానిక సంస్థల మరియు ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలకు సెలవుభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లో ప్రతి గురువారం ప్రజల సమస్యలను పరిష్కరించే గ్రీవెన్స్ కార్యక్రమం ను రద్దు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడొక ప్రకటనలో తెలిపారు.కావున జిల్లా లోని ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్నందున, ప్రజలు కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో ఈ గ్రీవెన్స్ ను రద్దు చేయడం జరిగిందని, తదుపరి వచ్చే గురువారం గ్రీవెన్స్ యధాతథంగా ఉంటుందని అన్నారు. భారీ వర్షాల కారణంగా గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం రేపు అనగా 30/10/2025 ప్రభుత్వ, స్థానిక సంస్థల మరియు ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించనైనది.

# దేవరకొండ లో వర్ష బీభత్సం

**అన్ని ప్రాంతాల్లో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు**

**-అన్నదాతను నిండా ముంచిన మొంథా తుఫాన్**

**-చేతికొచ్చే పంటలను నేల పాలు చేసిన అకాల వర్షాలు**

**-నీట మునిగిన పత్తి పంటలు**

**కన్నీరు పెట్టుకున్న రైతన్న**

**-ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతులు వేడుకోలు**

**నీట మునిగిన గ్రామాలు విద్యాసంస్థలు**

**సహాయం కావాలంటు కోరిన కొంపల్లి గురుకుల విద్యార్థులు**

**వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ ,ఎఎస్పీ మౌనిక.**

**దేవరకొండ, అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):**





నల్గొండ జిల్లా దేవరకొండ ప్రాంతంలో భారీ వర్షాలు కురిశాయి. దీంతో వాగులు వంకలు పలు గ్రామాలు పూర్తి నీట మునిగాయి దేవరకొండ మండలం కొంపల్లి గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలలో నీరు పూర్తిగా నిండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురై సహాయం చేయాలంటూ అర్ధనాదాలు చేశారు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ శరత్చంద్ర పవర్ దేవరకొండ ఎఎస్పీ మౌనిక పోలీస్ సిబ్బందితో కలిసి సహాయక చర్యల్లో పాల్గొని విద్యార్థులకు సహాయాన్ని అందించారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి నీటిని మళ్ళించే కార్యక్రమం చేశారు. మొంథా తుఫాన్ దేవరకొండ నియోజకవర్గంలోని మండలాల పరిధిలోని వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది.నియోజకవర్గ పరిధిలో గత రెండు రోజులుగా కురిసిన ఆకాల వర్షాలకు వరిపైరు, పత్తి పంటలు నేలకొరిగింది. రైతుల కష్టాన్ని మట్టిపాలు చేసింది. కోతదశలో ఉన్న పంటలను అకాల వర్షంనీటితో మునగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం, అధికారులు క్షేత్ర స్థాయిలో మండలంలోని అన్ని గ్రామాల్లో పంటలను పరిలించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని వేడుకుంటున్నారు. గతవారం రోజులుగా పొడి వాతావరణం ఉండడంతో రైతులు కోత పనులను ప్రారంభించారు. ఆకాలవర్షాలు వరిని తడిసిముద్దచేశాయి. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి..

# అక్రమ దత్తతచేసిన ముఠా అరెస్ట్

**బేబిలను సురక్షితంగా రెస్క్యూ చేసి శిశు గృహాలకు అప్పగింత**

**20 వేల నగదు,ఏడు సెల్ ఫోన్లు,డాక్యుమెంట్ స్వాధీనం**

**పిల్లలను కొనడం, అమ్మడం, నేరం**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్గొండ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)**

చట్ట వ్యతిరేకంగా పిల్లలను అమ్మడం, కొనడం తీవ్ర నేరం అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. నల్గొండ పట్టణంలో శిశు విక్రయ ముఠా బహిర్గతమైంది. పది రోజుల పాపను, 21 రోజుల బాబును అక్రమంగా అమ్మడం, దత్తత తీసుకోవడం కేసుల్లో ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఇద్దరు బేబీలను సురక్షితంగా రెస్క్యూ చేసి శిశు గృహానికి అప్పగించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు బృందాలు వేగంగా స్పందించి రెండు కేసులను 24 గంటల్లో ఛేదించారు. హాలియాలోని నిర్మల హాస్పిటల్‌లో పుట్టిన ఆడపాపను, తండ్రి కుర్ర బాబు తన భార్య ఆడపిల్లను సాకలేమని చెప్పడంతో, అదే హాస్పిటల్‌లో పనిచేసే డాక్టర్ శాంతి ప్రియా ద్వారా ఏలూరుకు చెందిన సాంబమూర్తి దంపతులకు రూ.2.30 లక్షలకు అక్రమంగా దత్తత ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. కుర్ర బాబు బి టి ఎస్,నల్గొండ కదలి సాంబమూర్తి, కదలి రజిత ఏలూరు, డాక్టర్ మట్ట శాంతి ప్రియా హైదరాబాద్ లను స్వాధీనం 20 వేల నగదు, ఏడు మొబైల్ ఫోన్లు, డాక్యుమెంట్ పోలిస్ లు స్వాధీనం చేసుకున్నారు. రెండోవ బాబును ఒడిశా నుండి వచ్చిన ఓ దంపతులు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన బిడ్డను రూ.4.5 లక్షలకు విక్రయించారు. నిందితులు: ఒర్సు శ్రీను, మమత తల్లిదండ్రులు, మధ్యవర్తి ఓర్సు శ్రీను, కొనుగోలు చేసిన వారు వేముల నాగరాజు, సువర్ణ బోయినపల్లి, కనగల్ మండలం .డిశ్చార్జ్ రోజున నగదు తీసుకుని, బిడ్డను అప్పగించారని విచారణలో తేలింది. పోలీసులు బాబును రక్షించి శిశు గృహానికి తరలించారు. ఎస్పీ శరత్ చంద్ర పవర్ హెచ్చరిక పిల్లలను కొనడం, అమ్మడం, అక్రమ దత్తత తీసుకోవడం వంటి పనులు అత్యంత దారుణమైన నేరాలు.ఎవరైనా ఇలాంటి పనుల్లో పాల్గొన్నా కఠిన చర్యలు తప్పవు.మీ చుట్టుపక్కల ఇలాంటి ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు లేదా ఐ సి డి ఎస్




అధికారులకుసమాచారం ఇవ్వండి.సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ కేసులను 24 గంటల్లో ఛేదించి, ఇద్దరు శిశు వులను సురక్షితంగా రక్షించినందుకు డి డబ్ల్యు ఓ కృష్ణవేణి,డిసిపిఓ గణేష్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, రాఘవరావు, ఎస్సైలు సైదులు, గోపాలరావు, మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

